డ్రాయింగ్ క్లాసు

శ్రీ మండా లక్ష్మణరావు

ఆవేళ శుక్రవారం. మాకు ఫస్టు పిరిడు డ్రాయింగ్. మేము 'స్కూల్ ఫైనల్' కనక, మాకు డ్రాయింగ్ అంటే అట్టే పట్టింపు లేదు. సెకెండ్ బెల్లు కొట్టారు. డ్రాయింగ్ మాస్టారొచ్చారు. బోర్డుమీద బొమ్మ వేస్తున్నారు.

మాలో కొందరు 'హోమ్‌వర్కు' లెక్కలు చేసుకుంటున్నారు. మరి కొందరు 'ఇంగ్లీష్ నాన్‌డిటైల్డ్' చదువుతున్నారు. కొంత మంది చుక్కలాట ఆడుకుంటున్నారు. ఇంకా ఏమీతోచని వాళ్ళందరూ చివరి బెంచీ మీదకు పోయి మెల్లగా బాతాఖానీ మొదలెట్టారు. నాదృష్టి మాత్రం ఎదురుగుండా వున్న ఇంజనీరింగ్ రూమ్‌కేసి మళ్ళింది.

ఇంజనీరింగ్ మాస్టారా వేళ రాలేదు. అందుచేత కొందరు ఎదురుగుండా వున్న కాఫీ హోటల్లోకి, మరి కొంతమంది సోడా త్రాగడానికి, యింకా కొంత మంది ధూమపానానికి వెళ్ళిపోయారు. ఈ అలవాట్లేవీ లేని శర్మ, సత్యన్నారాయణ మాత్రం రూమ్‌లో వున్నారు. ఆరూమ్‌లో ఓమూలనున్న ఇనపగుండు శర్మ దృష్టిలో పడ్డది. శర్మ ఆగుండుని పైకెత్తడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. కాని కొంచెం కూడా కదపలేక పోయాడు. ఇది చూసిన సత్యన్నారాయణ వాడ్ని ఏడిపిద్దామని, "దాన్నే ఎత్తలేక పోతున్నావేంటిరా? ఇలాతీసుకురా; నే నెత్తుతాను" అన్నాడు. (వాడెలాగూ తీసుకరా లేడు గదా అని)

ఇది గ్రహించిన శర్మ "వివేకా

(40-వ పేజీ చూడండి)

★ డ్రాయింగు క్లాసు ★

(36-వ పేజీ తరువాయి)

నందం గాడ్ని తీసికొస్తాను వుండు. ఫాడు ఈ ఇనుపగుండును నీ దగ్గరకు తీసికొస్తానుదులే! అప్పుడు నువ్వు దాన్నెత్తుతావా?" అని అడిగాడు-

'ఎత్తుతా'నన్నాడు సత్యన్నారాయణ.

శర్మ వివేకానంద కోసం బయటికి వెళ్తున్నాడు.

వివేకానందం, శర్మ వచ్చేలోపుగా తానక్కడ్నించి ఉడాయిస్తే వాళ్ళొచ్చి 'స్టన్' ఐపోతారని అనుకొని సత్యన్నారాయణ రెండో గుమ్మంలోంచి పరుగెత్తబోయి బెంచీ తగిలి 'దభేల్' మని క్రిందపడి పోయాడు. ఈ చప్పుడు విని, పోతూ పోతూవున్న శర్మ వెనక్కి తిరిగొచ్చాడు.

పోయిన పెన్

సీత : పోయిరండి నాయనా! బంగారకొండల్లా ఇద్దరూ ఆడుకోండి!

[ఇద్దరు వెళ్ళిపోతారు]

సీత: పాపం వాళ్ల మధు ఎంత మంచివాడండీ!

కేశ: చూశావా, చిన్న పిల్లల మనస్సులు ఎంత లేతగా వుంటాయో? తమస్నేహం ఎక్కడ పోతుందోనని తన పెన్నే ఇచ్చేశాడు!... వెంటనే ఆ కాంతమ్మగారి యింటికి పోయి క్షమాపణలు చెప్పుకో.

సీత: [సిగ్గుతో] అలాగే.

[తెర] ★

సత్యన్నారాయణ, క్రింద పడి వున్నాడు. దెబ్బకు దెబ్బ తీయడానికి ఇదే సమయమనుకొని "అరె పడిపోయావా? ఇలారా లేపదీస్తాన"న్నాడు శర్మ.

ఇదంతా చూసిన నాకు నవ్వాగ లేదు. ఫక్కున నవ్వేశాను. అంతే- వెంటనే నావీపుమీద పేడి పేడి స్పెషల్ పెసర ట్టాకటి 'చుంయ్' మన్నది.

"ఎవడ్రా వాడు?" అంటూ వెనక్కి తిరిగి చూతును కదా-మా డ్రాయింగ్ మాస్టారు!

నేను క్లాసులో కూర్చున్నట్లు, సెకెండ్ బెల్లయిన తరువాత మాస్టారొచ్చినట్లు నాకు అప్పటికి బాగా జ్ఞాపకం, వొచ్చింది.

క్లాసంతా గొల్లున నవ్వుతున్నారు. సాగుండెలు అతి వేగంగా కొట్టుకుంటున్నాయి.

ఈ కోలాహల మంతా విని హెడ్మాష్టరుగారు ప్రళయకాల రుద్రునివలె ప్రత్యక్షమయ్యారు. అందరూ లేచి నిలబడ్డారు. అంతా నిశ్శబ్దం. క్లాసులో మాస్టారుండడం చూసి హెడ్మాష్టరు గారు కాస్త చల్లబడి "ఎందుకలా నవ్వుతున్నారు?" అని ఒక ప్రశ్న విసిరారు.

డ్రాయింగ్ మాస్టారు అతి వినయంగా జవాబివ్వడం మొదలెట్టేరు. "నేను బోర్డుమీద బొమ్మ వేశానండీ. వీడు బొమ్మను చూసి నవ్వేడండి. నేను వీపుమీద ఒక దెబ్బ వేశానండీ. వాడు....."

స్కూల్ ఫైనల్ స్టూడెంటుని గదండీ! అసలుగుట్టు బయటపడకముందే ప్రారంభించాను—"నేను బొమ్మను చూసి నవ్వలేదండీ" అని, ఇంజనీరింగ్ రూమ్‌లో జరిగిన దంతా చెప్పాను. ఇది విని హెడ్మాష్టరు గారు కూడా ఒక చిరునవ్వు నవ్వి "క్లాసులో అల్లరి చేయకండి. ఊ!" అని వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు. ★